# పూజ సామాన్లు తీసుకొస్తూ

# అనంత లోకాలకు

## శంషాబాద్ లో స్కూటీని ఢీకొన్న లారీ యువతి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) గృహప్రవేశానికి పూజా సామాన్లు తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తుండగా స్కూటీని లారీ ఢీకొని యువతి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్జు గడ్డ తండా చౌరస్తా వద్ద చోటు చేసుకుంది .శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి



వివరాలు7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 19,ఫిబ్రవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10



# పోలీసుల్లో నూతనోత్సాహం ...

# క్రీడల కోలాహలం

**-ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్**
**-ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**
**-33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం**

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ క్రీడా జ్యోతిని అందించగా,డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రార ంభించారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని క్రీడాకారులు ,అధి. కారుల ు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి,గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీక ారం చుట్టారు.ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి

వివరాలు3లో..

## మల్కాజ్‌గిరి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ



అల్వాల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)ఈరోజు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వివిధ అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు.చర్చించిన ముఖ్యాంశాలు: మౌలాలి మరియు గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి తగిన ప్రభుత్వ భూములను కేటాయించాలని విజ్ఞప్తి. వినాయక్ నగర్ డివిజన్, సఫిల్‌గూడలో ఇప్పటికే కేటాయించిన ప్రభుత్వ భూమికి బదులుగా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని



## రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.**

**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** రైతాంగానికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నాణ్యమైన విద్యుత్తును రైతులకు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,గట్టుఇప్పలపల్లి గ్రామాలలో 33/11కేవీ విద్యుత్ ఫీడర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మరియు విద్యుత్ సిబ్బందితో కలిసి బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలోని కరెంటు సమస్యల పరిష్కారం కోసం రూ.20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే

వివరాలు4లో..

## అభివృద్ధి జరిగేటప్పుడు అవాంతరాలు సహజం

**--రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి**



వివరాలు5లో..

# సూరారం వారాంతపు సంత మార్పుతో ట్రాఫిక్ సమస్యకు చెక్

## -- సిఐ నర్సింంహారావుకు సన్మానం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)** సూరారం వారాంతపు సంతను తొలగించినందుకు సిఐ నర్సింంహారావు కి ధన్యవాదాలు,సన్మానం ప్రతి వారం సూరారం గ్రామానికి వెళ్లే రోడ్లో వారాంతం సంతతో రవాణాకు చాలా ఇబ్బంది జరిగేది వందలాది వాహనాలు నిలిచిపోయేది, ఆ సమస్యను ట్రాఫిక్ ఏసిబి వెంకట రెడ్డి సూరారం ట్రపిక్ సిఐ చర్చించి ఆ యొక్క సమస్యను పరిష్కరించా లని కోరగా, వేంటనే పక్కనే ఉన్నటువంటి తిరుమల కాలనీ కి మార్చడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది తొలగి పోయిందని వాహనదారులు, ప్రయానికులు తమరి ధన్యవాదాలు, తెలుతున్నరని, అందులగాను సిఐ పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కొల రవీందర్ ముదిరాజ్ శాలువా, పూలమొక్కతో సన్మానం చేయడం జరిగింది తమ రి స్టేషన్, ఎదుట సాయింబాబా నగర్ కాలనీ లోకుడా ప్రతి వారం ఈ సమస్య యున్నద ని ,మార్గ చూపాలని, పార్యవరన లో భాగముగా, వారాంతపు, సంతలో, నాణ్యమైన, ప్లాస్టిక్ కర్లు, వినియోగదారులకు, వ్యాపారస్తు లు, ఇచ్చేవిధముగా, మైక్ ద్యారా చెప్పా లని, మనమంతా కలసి పర్యవనను కాపాడు కుందాం, అని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి వేణు , కృష్ణ,మరియు విక్కీ పాల్గొనడం జరిగింది

# రంజాన్ ఉపవాసాలను దృష్టిలో ఉంచుకొని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని రకాల మౌళిక వసతులను ఏర్పాటుచేయాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షల ఏర్పాట్లపై అధికారులు, మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు, రహదారి శుభ్రత, చెత్త తరలింపు, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ఉపవాస దీక్షలు చేసే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనంతరం మసీదుల వద్ద నెలకొని ఉన్న సమస్యలు, ఏర్పాట్లపై ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు శంకర్ సింగ్, శ్రీపాద రావు, లావణ్య, సాబేర్ అలీ, క్రిష్టా రెడ్డి, ఎమ్మార్వోలు అశోక్, రాజేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, వికాస్, విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీకాంత్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి నామినేటెడ్ సభ్యురాలిగా బానుక నర్మద మల్లిఖార్జున్ ప్రమాణ స్వీకారం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 18. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రజల విశ్వాసంతో బానుక నర్మద మల్లిఖార్జున్ రెండవసారి నామినేటెడ్ సభ్యురాలిగా నియామకం పొందారు. ఈ సందర్భంగా ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ అధికారులతో పాటు ఎంపీ ఈటెల రాజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత ఏడాది కాలంలో కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8 వార్డుల్లో సుమారు రూ.15 కోట్లతో రోడ్లు, కాల్వలు, వీధి దీపాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే ఈ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.రానున్న రోజుల్లో సుమారు రూ.313 కోట్లతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇది కంటోన్మెంట్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర రక్షణ శాఖ ద్వారా కంటోన్మెంట్ అభివృద్ధి కోసం రూ.50 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించే దిశగా ఎంపీ ఈటెల రాజేందర్ కృషి కొనసాగుతోందని తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా సేవ చేయడం తన లక్ష్యమని బానుక నర్మద

# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన జనతా ఆటో యూనియన్

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో రూ.40,398 ఆర్థిక సాయం అందజేత**

**- సభ్యుల సంక్షేమమే లక్ష్యమని యూనియన్ నాయకుల ప్రకటన**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి )**మెలుకో ఆటో డ్రైవర్స్ అన్నా గ్రేటర్ హైదరాబాద్ జనతా ఆటో డ్రైవర్స్ యూనియన్ తమ సేవాస్ఫూర్తిని మరోసారి చాటుకుంది. యూనియన్‌కు చెందిన సభ్యుడు ఎరోజిపల్లి బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. నిజామాబాద్ జిల్లా బ్రహ్మంపల్లి గ్రామానికి చెందిన బాలరాజు గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా పనిచేశారు. జనవరి 31, 2026న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో, ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ సమక్షంలో మృతుడి కుటుంబానికి రూ.40,398 ఆర్థిక సాయం అందజేశారు. ఈ మొత్తాన్ని బాలరాజు భార్య స్మితకు ఎస్ హెచ్ ఓ మల్లేష్ చేతుల మీదుగా అం దజేసి యూనియన్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, “సభ్యుల సంక్షేమమే మా లక్ష్యం అని అన్నారు. కష్టకాలంలో కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం” అని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ యూనియన్ సేవాభావాన్ని అభినందిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సభ్యుల ఐక్యత, పరస్పర సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్న యూనియన్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది.

## సద్గురు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాల ను సిటీ కాలేజీ సిబ్బంది విద్యార్థులు గొప్పగా నిర్వహిం చా రు



సిటీ కాలేజ్ ఆవరణలో శ్రీశ్రీ గురు సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలను అధ్యక్షత వహించిన శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుల ుగా పాల్గొన్న సిడి కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసాద్ గారు చాకలి ఐలమ్మ మహిళా కళాశాల వైస్ ఛాన్సర్ మేడం గారు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ ప్రపంచస్థాయి సింగర్ బచ్చు నాయక్. సుజాత భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సిటీ కాలేజ్ చరిత్ర గొప్పతనాన్ని తొలి దేశ తెలంగాణ ఉద్యమంలో సిటీ కాలేజ్ పాత్రని గొప్పగా కొనియాడాడు అలాగే ఇప్పుడు చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర కేంద్ర పబ్లిక్ సెక్టార్ లో వచ్చే ఉద్యోగ అవకాశాలను కొనిపుచ్చుకోవాలని విద్యార్థుల భవిష్యత్తుని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

**-మున్సిపల్ చైర్మన్ జాం. రవి**

**- చింతకింది చిన్న అంత్యక్రియలకు**

**10వేలు ఆర్థిక సహాయం**



**శామీర్ పేట్, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి)** నిరుపేదల కుటుంబాలకు అండగా ఉంటానని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం. రవి అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీకి చెందిన చింతకింది చిన్న ఆకస్మాతుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆయన, మరణించిన వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడం తో అంత్యక్రియలు చేయడం కొరకు మున్సిపాలిటీ చైర్మన్ జాం.రవి ముందుకు వచ్చారు. జాం రవి తన వ్యక్తిగతంగా రూ. 10,000/- లను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అలాగే 6వ వార్డు కౌన్సిలర్ నీరజ్ గౌడ్ రూ.5000/- అందించడంతో పాటు, ఉమ్మడి శామీర్ పేట ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గణేష్ బాబు గుప్తా రూ.5000/- మరియు కామిడి బాబు రెడ్డి రూ. 5000/- అందజేసి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసం

**- అల్వాల్ సీఐ ప్రశాంత్**



**ఆల్వాల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ సుభాష్ నగర్ శోభా గార్డెన్ లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో అల్వాల్ పోలీసులు పీస్ కామెట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ రేపటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ముస్లిం సోదరులతో ఈ పీస్ కమిటీ మీటింగ్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని పోలీసుల నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తెలపాలన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ మోజిన్ మాట్లాడుతూ మసీదుల దగ్గర నీటి సదుపాయం, పారిశుధ్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, ముస్లిం సోదరులు సయ్యద్ మోజిన్, రెహ్మద్ ఖాన్, ఫయాజ్, రజాద్, అశోక్ పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని చింతల్ హెచ్ఎంటి రోడ్ లోని ఫైజుద్దీన్- షా-ఖాద్రి దర్గా లో సయ్యద్ ఖాజా ఖాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఉర్సు-జాతర ప్రార్ధనలో పాల్గొన్న స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి )** హెచ్ఎంటి రోడ్ లోని ఫైజుద్దీన్ షా ఖాద్రి దర్గా వారి ఆహ్వానం మేరకు ఉర్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.అనంతరం దర్గా లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ప్రజలందరికీ రంజాన్ మాస ప్రారంభ దిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాజా భాయ్, మక్బుల్, షాకీర్, మహమ్మద్ చోటు, మల్లం శీను, తోకల శీను మరియు స్థానిక డివిజన్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి జన్మదిన వేడుకల్లో కేంద్రం పద్మభూషణ్ ఇవ్వాలంటూ డిమాండ్ -- కార్మిక లోకం ఏకమై పోరాడాలి: గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి )**ఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు కార్మిక నేత జి సంజీవరెడ్డి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇవ్వాలి రాష్ట్రీయ ఓబిసి గూడ ఐలయ్య గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మిక ఉద్యమ నేత కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి అఖిలభారత జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి సార్ జన్మదిన సందర్భంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా కార్మికుల కోసం రాజ్యసభలో కంచు కంటమును కార్మికుల హక్కుల కోసం వినిపించి ప్రభుత్వాల ను నిలదీసి చట్టాలను సాధించిన కార్మిక నేత మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీ జి సంజీవ రెడ్డి అని అన్నారు వారు ఆరోగ్యం గా ఉండాలని వారి నాయకత్వంలో బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు నాలుగు లేబర్ కోడులు రద్దయ్య వరకు కార్మిక లోకం ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నీల పోశెట్టి గౌడ్ పవన్ తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## గంజాయితో బంగ్ ను తయారు చేస్తున్న మూట ను అరెస్ట్ చేసిన పోలీసులు

### 1.3 కేజీల బంగ్ గోళిల స్వాధీనం

### 200 గ్రాముల గంజాయి చాక్లెట్ల సీజ్



**శేరిలింగంపల్లి ,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** గంజాయి అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్ శాఖ పట్టుకుం టున్నారని బ ావిం చిన కొందరు అక్రవ ార్కులు గంజా యిని రుబ్బి గోళీలుగా తయారు చేసి వాటికి బంగ్ పేరుతో అమ్మకాలు జరుపుత ున్న ట్లుగా గుర్తించిన ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డితో పాటు సిబ్బంది కలిసి చూడీబజార్, శంకర్ బజారులో ప్రాంతంలో ఉన్న లవకుశ్ ఇంట్లో తనిఖీలు చేపట్టి 1.30 కేజీల బంగ్ గోలీలను, 200 గ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుక ున్నారు .ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లవకుశ్ శర్మ ఇంటి నెంబర్ 14-7-159/10 మూడో అంతస్తులో ఉన్న ఇంట్లో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. ఇలా తయారు చేసిన బంగ్ గోలీని రూ. 100 చోప్పున అమ్మకాలు సాగిస్తూ సొ మ్ము చేసుకుంటున్నారు.ఈ కేసులో లవకుశ్ శర్మతో పాటు భాను ప్రతాప్‌లను ఆరెస్ట్ చేసి ధూళిపేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపారు.

# పోలీసుల్లో నూతనోత్సాహం- క్రీడల కోలాహలం

**-ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్**

**-ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**

**-33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ క్రీడా జ్యోతిని అందించగా,డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని క్రీడాకారులు ,అధి,కారుల ు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి,గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు.ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ,మున్సిపల్ ఎన్నికల బందోబస్తు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు .పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయ న్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారన్నారు.క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు పాల్గొనడం గర్వకారణమని ,ఇందులో 300 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమన్నారు. వచ్చే నెల సైబరాబాద్ వేదికగా జరగనున్న అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం వహిస్తునాదన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించిన టీజీపీఏ (టిజిపిఏ) అధికారులకు,మైదానాలు సమకూర్చిన సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 31 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, మహిళలకు 14 ఈవెంట్స్ కేటాయించామని తెలిపారు.జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు రూ. 3 లక్షలు, సిల్వర్‌కు రూ. 2 లక్షలు, బ్రాంజ్‌కు రూ. 1 లక్ష నగదుతో పాటు ఇంక్రిమెంట్లు అందజేస్తున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి కి క్రీడలపై ఉన్న మక్కువతో మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ వంటి వారిని నేరుగా డీఎస్పీలుగా నియమించడం శాఖకు గర్వకారణమన్నారు.స్పోర్ట్స్ ఐజీ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ...అనంతరం అంతర్జాతీయ వేదికలపై రాణించిన పి. కృష్ణారావు, డి. సంజీవ్ కుమార్, గోపాల్ కృష్ణ, ఎం.డి. బాబా, అవెను గోపాల్, ఎస్. జయరాం (అర్జున అవార్డు గ్రహీత), కె. లావణ్యలను పతకాలతో సన్మానించారు.ఈ మీట్‌లో జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, టీజీఎస్ పి-×, టిజిఎస్ పి-××, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సీఐడీ, ఐటీ ఀ కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్, టీజీపీఏ విభాగాలు పాల్గొన్నాయన్నారు. ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ ఎక్స్ పో...ఈ క్రీడా పోటీలను పురస్కరించుకొని పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పో ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సతీమణి హేమ శివధర్ రెడ్డి ప్రారంభించారు.పోలీసులకు ఉపయోగపడే...ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, శారీరక వ్యాయామ, క్రీడా పరికరాలు, వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, క్రీడాభిమానులు, సందర్శకులు విశేష ఆసక్తి కనబరుస్తున్నారు. జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తోంది. ఖైదీలు ఏర్పాటు చేసిన డోర్ మ్యాట్ లు, ఫ్లోర్ క్లీనర్ లు, టవల్స్, బెడ్ షీట్లు, కలపతో తయారు చేసిన హస్త కళాకృతులు, నిత్యజీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువులు కుర్చీలు, మొబైల్ స్టాండ్లు, మహిళా ఖైదీలు తయారుచేసిన సరికొత్త డిజైన్ గాజులు, బ్యాగులు తదితర వస్తువులు స్టాల్లో కొలువయ్యాయి.అలాగే ట్రాఫిక్ స్టాల్లో అదునాతన సాంకేతిక పరికరాలు,స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రోబో ఆకట్టుకుంటున్నాయి. ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన వివిధ డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ఇతర పరికరాలు ప్రదర్శించారు.పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం మిల్లెట్స్, తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులకు స్థానం కల్పించారు. వ్యాయామానికి సంబంధించి డెకత్లాన్ సంస్థ వ్యాయామం,క్రీడా పరికరాలు,సైకిళ్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సౌమ్య మిశ్రా,డైరెక్టర్ జనరల్ జైళ్లు,కరెక్షన్స్ సర్వీసెస్,విక్రమ్ సింగ్ మాన్, డిజి అగ్నిమాపక శాఖ,మహేశ్ మురళీధర్ భగవత్, ఏడిజిపి లా అండ్ ఆర్డర్,డాక్టర్ అనిల్ కుమార్, ఏడిజిపి ఆపరేషన్స్ గ్రే హౌండ్స్ అండ్ ఆక్టోపస్,విజయ్ కుమార్, ఏడిజిపి ఇంటెలిజెన్స్,వీబీ కమలాసన్ రెడ్డి, ఓఎస్డీ,ఐఎస్ డబ్ల్యూ,డాక్టర్ గజరావు భూపాల్,పీఁడ ఎల్,స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ; ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,ఐజీ మల్టీ జోన్ , సు మతి, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ,ఆవుల రమేశ్ రెడ్డి,త్రిపుర ఐజీ,సైబరాబాద్ డిసిపిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిర్రా రవీందర్ యాదవ్

**-పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రం బహుకరణ**

**- కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలతో కూడిన సైకత శిల్పం చిత్రపటం అధినేతకు అందజేత**

**- సైకత శిల్పం ఏర్పాటుపై కేసీఆర్ హర్షం వ్యక్తం**

**- హైదరాబాద్ లో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం - చిర్రా రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి శేరిలింగంపల్లి యువ నాయకులు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఆయనను ప్రత్యేకంగా కలిసిన చిర్రా రవీందర్ యాదవ్.. హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కెసిఆర్ కి జన్మదినం సందర్భంగా పూరీ తీరానా చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేసిన జన్మదిన సైకత శిల్పం వీడియోను చూయించారు. సైకత శిల్పం బాగుంది అని చిర్రా రవీందర్ యాదవ్ ను కెసిఆర్ కొనియాడారు. శేరిలింగంపల్లిలో, రాష్ట్ర వ్యాప్తంగా రవీందర్ యాదవ్ చేస్తున్న కార్యక్రమాలు బావున్నాయి అని కితాబు ఇచ్చారు. అనంతరం కెసిఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పంతో కూడిన ప్రతిమను అందించారు. పూరీ తీరాన గీసిన సైకత శిల్పం చిత్రంను చూసిన కెసిఆర్ బాగుంది అంటూ మెచ్చుకున్నారు .కెసిఆర్ జన్మదినం సందర్భంగా.. ఒడిశా రాష్ట్రంలోని పూరీ తీరంలో గులాబీ అధినేత సైకత శిల్పంను చిర్రా రవీందర్ యాదవ్ ఏర్పాటు చేయించారు.అక్కడ జన్మదిన వేడుకలను నిర్వహించారు.అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించడంపై చిర్రా రవీందర్ యాదవ్ పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కెసిఆర్ ముమ్మాటికీ తెలంగాణ జాతిపిత అని స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ లో వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# మల్కాజ్‌గిరి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ



**అల్వాల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**ఈరోజు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం వివిధ అంశాలపై వినతిపత్రాలను సమర్పించారు.చర్చించిన ముఖ్యాంశాలు: మౌలాలి మరియు గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి తగిన ప్రభుత్వ భూములను కేటాయించాలని విజ్ఞప్తి. వినాయక్ నగర్ డివిజన్, సఫిల్‌గూడలో ఇప్పటికే కేటాయించిన ప్రభుత్వ భూమికి బదులుగా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని అభ్యర్థన. యాప్రాల్‌లో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని రక్షిస్తూ, దానిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి. బ్రాహ్మణ సంఘం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని వినతి. నేరడమేట్, ఆర్.కే.పురం మరియు అంతయ్య కాలనీలలో ఉన్న కమ్యూనిటీ స్థలాలను పరిరక్షించాలని అభ్యర్థన. అల్వాల్ పరిధిలోని భూదాన్ భూముల్లో స్టేడియం మరియు క్రీడా మైదానాల నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి. ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న ఆర్మీ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని అభ్యర్థన. ఏఓసీ అదనపు రోడ్ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని వినతి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన కోసం తగిన స్థలం కేటాయించాలని అభ్యర్థన. వక్ఫ్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చిన సెక్షన్ 22ఏ నుండ?

# రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.





**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** రైతాంగానికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నాణ్యమైన విద్యుత్తును రైతులకు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,గట్టుఇప్పలపల్లి గ్రామాలలో 33/11కేవీ విద్యుత్ ఫీడర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు,మరియు విద్యుత్ సిబ్బందితో కలిసి బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలోని కరెంటు సమస్యల పరిష్కారం కోసం రూ.20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వెల్జాల్,గట్టుఇప్పలపల్లి గ్రామాలలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లలో లో వోల్టేజి సమస్య కోసం 8 ఎంవిఏలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుర్తి ప్రాంతంలోని లో ఓల్టేజిల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి రూ.20కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయబడిందని ఎమ్మెల్యే తెలిపారు.వెల్జాల్ లోని 5 ఎంవిఏ నుండి 8 ఎంవీఏగా,గట్టు ఇప్పలపల్లి లోని 2 ఎంవీఏలను 8 ఎంవిఏ లుగా రెండు బ్రేకర్స్ ను బుధవారం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మన ప్రాంత వ్యక్తి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కల్వకుర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు.ముఖ్యంగా మన ప్రాంతంలోని చాలామంది రైతులు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,అలాంటి రైతులకు మేలు చేయడానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కు ద్వారా మన ప్రాంతానికి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు.అంతారం,వెంకటాపూర్, జూలపల్లితో పాటు కడ్తాల్ మండలంలోని కర్కల్‌పాడ్,రావిచెడు గ్రామాలలోనీ లో వోల్టేజి సమస్య పరిష్కారానికి 1.20 కోట్లతో బ్రేకర్స్ ను ఏర్పాటు చేయగా,నియోజకవర్గంలోని మెటీరి యల్స్ కోసం 20 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే అధికారులు వెంటనే గుర్తించి పూర్తి నివేదిక అందజేయాలని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో మొక్కజొన్న రైతులకు డబ్బులు విడుదలమండలంలోని 425 మంది రైతులకు రావలసిన 6.43 లక్షల రూపాయల మొక్కజొన్న కొనుగోలు డబ్బులను మరో వారం రోజుల లోపల రైతుల అకౌంట్ లలో జమవుతాయని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీతా నరసింహ,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్ పర్సన్ కేశవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,సర్పంచులు వానరాశి రాములమ్మ,డోకూరి సునీత,జీనుకుంట్ల చంద్రశేఖర్,గుల్ల సూధకర్,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ ఎంపిటిసిలు యాదయ్య,రాములు,నాయకులు డేవిడ్,అరీఫ్,అజీజ్, వెంకటయ్య, చంద్రశేఖర్,సుధాకర్,నరసింహారెడ్డి,వెంకట్ రెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం వహించవద్దు

## - ఎంపీడీవో రాధారాణి

## - ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలి

**యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం వహించకుండా సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. బుధవారం నాలుగు గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఈజీఎస్ పనులు, ఇంకుడు గుంతల నిర్మాణాలు పరిశీలించారు. ప్రతి ఇల్లు దృఢంగా ఉండేలా దీర్ఘకాలం నిలిచేలా నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ కూడా నాణ్యతతో ఉండాలని చెప్పారు. ఆయా దశల్లో నిర్మాణాలు పూర్తయిన ఇండ్లకు ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఇంకుడు గుంతల్ని నిర్మించుకోవాలని చెప్పారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ఉపాధి హామీ కూలీలంతా ఉపాధి హామీ పనుల్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కూలీలకు నీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పిస్తూ పనుల ద్వారా గరిష్ట వేతనం పొందేలా చూడాలని అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కూలీలు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

## - బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**హైందవ స్వరాజ్య స్థాపకుడు, పరాక్రమశాలి మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గార జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాంవీరత్వం, ధైర్యం, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడి నిస్మరించుకుంటూ,ని ర్వహించబడుతున్న ఈ జయంతి వేడుకలకు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సహా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నాము అని గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. గురువారం19 ఫిబ్రవరి 2026 ఉదయం 10 గంటల నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. మియాపూర్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుండి ప్రారంభం అవుతాయి అన బిజెపి సీనియర్ నాయకుడు మియాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం గుండు గణేష్ ముదిరాజ్ తెలిపారు.

# మొయినాబాద్ మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి సీఐటీయూ డిమాండ్



**మొయినాబాద్ : ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)**సీఐటీయూ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మొయినాబాద్ మున్సిపల్ కమిటీ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని తెలిపారు. ఇలాంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడం అధికారుల బాధ్యత అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్మికులకు నూతన యూనిఫార్ములు, సబ్బులు, నూనెలు, గ్లవ్స్, షూస్, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ కార్డులు, పీఎఫ్ నంబర్లు తక్షణమే ఇవ్వాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, పురపాలక సంఘం ద్వారా అందే అవసరమైన సామగ్రిని అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, యూనియన్ గౌరవాధ్యక్షుడు రత్నం, అధ్యక్షుడు సుధాకర్, కోశాధికారి కృష్ణ, ఉపాధ్యక్షులు వెంకటేష్, చెన్నయ్య, ప్రవీణ్, నర్సింహా, సామయ్య, జగన్, సుమతి, లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులు ప్రారంభించిన సర్పంచ్



**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన సంగాయపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీడర్ ఛానల్ పనులను గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు.ఈ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,వార్డు సభ్యులు నరేష్,రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ,యువ నాయకులు పబ్బ సంపత్,చిల్కం శేఖర్,రమేష్,సాయి,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొనడం జరిగింది..

## ఆపదలో ఉన్న గ్రామస్థులకు అండగా ఉంటా

### - లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి.



**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన నాగిల్లా బాలయ్య మంగళవారం సాయంత్రం అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.ఈట్టి విషయాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారు బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి అండగా నిలుస్తు న్నామని తెలియజేశారు.అలాగే దహన సంస్కారాలకి తక్షణ సహాయంగా రూ.10 వేలు రూపాయలు ఆర్ధిక సహాయం గ్రామ నాయకులు ద్వారా అందించడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూత్కూరు వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు టేకూరి శివలింగం,లయన్స్ క్లబ్ సభ్యులు పోతిరెడ్డి అంజిరెడ్డి,జినుకుంట్ల తిరుపతి గౌడ్,బొచ్చుపల్లి వెంకటయ్య,బొచ్చుపల్లి రాములు,మల్లెమొగ్గలా యాదయ్య, షానామోని కృష్ణయ్య,రాజమౌని చెన్నయ్య,వెల్దండ ప్రమోద్ కుమార్,మల్లె మొగ్గల రాజేష్ రబ్బాని తదితరులు పాల్గొనడం జరిగింది..

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

### - పదో వార్డ్ కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్

### - శ్రీరాముని గుడికి 5 లక్షల విరాళం



**చేవెళ్ల ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని పదో వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డులో శ్రీ రాముని ఆలయ అభివృద్ధికి 5 లక్షల విరాళం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయా లని అన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని సూచిం చారు. దైవచింతనతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పదో వార్డ్ కౌన్సిలర్గా గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చరిత్ర కలిగిన శ్రీరాముని ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరిగేటప్పుడు అవాంతరాలు సహజం

**- 2013 చట్టం ప్రకారం బాధితులకు నష్టపరిహారం**

**- గ్రామస్తుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి, వాటిని పరిశీలించి పరిష్కరిస్తాం**

**--రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి**

**-రేడియల్ రింగ్ రోడ్డు కొరకు నర్కుడ,సుల్తాన్ పల్లి, కాచారం గ్రామాలలో గ్రామసభలు**

**- హాజరైన రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి, తహసిల్దార్ రవీందర్ దత్, సర్పంచులు, హెచ్ఎండి అధికారులు**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** అభివృద్ధి జరిగేటప్పుడు అవాంతరాలు సహజం అని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి అన్నారు.కొత్వాల్ గూడ నుండి కొడంగల్ వరకు నూతనంగా నిర్మించే రేడియల్ రింగ్ రోడ్డు పనులకు సంబంధించి భూ సేకరణ తదితరు అంశాలపై అద్భుతవరం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ,సుల్తాన్ పల్లి, కాచారం గ్రామాలలో గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి, శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్, సర్పంచులు శేఖర్ యాదవ్,ఎలుగని ప్రభాకర్ గౌడ్, రాంగోపాల్, ఉప సర్పంచ్ మహేష్ ముదిరాజ్, హెచ్ఎండి అధికారులు, భూ సేకరణకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్ ను ఆర్డిఓ వెంకట్ రెడ్డి గ్రామసభలు చదివి వినిపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేడియల్ రింగ్ రోడ్డు సంబంధించి ఇప్పటికే సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ గ్రామ ప్రజలకు గ్రామసభలో వివరించడం జరిగిందన్నారు. దీనిపై రైతుల నుండి భూబాదితుల నుండి అభ్యంతరాలు కూడా వచ్చాయని వాటిని క్షేత్రస్థాయిలో అధికారులతో చర్చించి, రైతులకు సరైన నష్టపోయారని ఇవ్వడానికి ప్రభుత్వం కూడా ఉదారంగా వ్యవహరిస్తుందని త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. రోడ్డు నిర్మించే సమయంలో భూమి కోల్పోయేవారు నష్టపోకుండా వారికి సరిహైన నష్టపరిహారం చట్ట ప్రకారం ఇచ్చి ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిపాల్ రెడ్డి, వివిధ పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం

**-రాగం నాగేందర్ యాదవ్ రాగం సుజాత యాదవ్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**మాధవనంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో శాస్త్రోక్తంగా షిర్డీ సాయినాథ, మార్ఖండేయ స్వామి,సంతాన నాగదేవత అమ్మవారి ప్రతిష్టాపన పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన షిర్డీ సాయినాథ,మార్ఖండేయ,సంతాన నాగదేవత అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం మెదటి రోజులో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య రాగం వారి కుటుంబ సభ్యులు శాస్త్రోక్తంగా గణపతి పూజ,గోపూజ,వేద పఠనము, పుణ్యాఃవాచనము, పంచగవ్య ప్రాశనము, ఋత్విక్వ రణము,దీక్షాధారణ, యాగాశాల ప్రవేశము, అఖండ దీపారాధన,అంకురార్పణము, అగ్ని ప్రతిష్ట, వాస్తు, యోగిని, నవగ్రహ,క్షేత్ర పాలక, సర్వతోభద్ర, మండప స్థాపన, ప్రధాన కలశ స్థాపన, హారతి,ప్రత్యేక పూజలను క్రమబద్ధంగా నిర్వహించిన రాగం వారి దంపతులు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములను అందించడం జరిగిం ది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత లభిస్తుందని.. ప్రతిఒక్కరు దైవ చింతన అలవాటు చేసుకోవాలని సూచించారు.ఆ లయం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని,అందులో భాగంగా భక్తులకు సకల సౌ కర్యాలు కల్పించి,ప్రశాంతతను పంచే పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపార ు.ప్రతిఒక్కరూ భక్తిభావంతో కలిసిమెలిసి ఉండాలని కోరారు.ఇటువంటి కార్యక్రవ ాలు పట్టణ అభివృద్ధికి, ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించిన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు మాట్లాడుతూ.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చూపిన ఈ ఆధ్యాత్మిక చొరవపై హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ.. సాయిబాబా ఆశీస్సులు కార్పొరేటర్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని అలాగే భవిష్యత ్తులో కార్పొరేటర్ ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శిల్పారామములో చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ ముగింపు

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో బెల్లం మాధవి ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత పెంపొందించడ ానికి తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సావిత్రి భాయ్ విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత హస్తకళ ఉత్పత ్తుల మేళ లో బుధవారం తో ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మహిళా పారిశ్రామిక వేత్తలను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.నాట్య గురువులను కళాకారులను ఆమె సత్కరించారు.



# రేడియల్ రింగ్ రోడ్డును ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతాం

**ఎవరి ప్రయోజనాల కొరకు ఈ రేడియల్ రోడ్డు నిర్మాణం**
**ముఖ్యమంత్రి ప్రయోజనాల కొరకు మా రైతులు భూములు ఎందుకు కోల్పోవాలి**
**భూమికి భూమి, ప్లాటుకు ప్లాటు ఇవ్వకుంటే ఒప్పుకునే పరిస్థితి లేదు**
**---బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**
**నర్కుడలో రేడియల్ రింగ్ రోడ్డు కొరకు ఏర్పాటు చేసిన గ్రామసభలు బిఆర్ఎస్ నాయకులు నిరసన**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** రేడియల్ రింగ్ రోడ్డును ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతాం అని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో నిర్వహించిన రేడియల్ రింగ్ రోడ్డు కు సంబంధించిన గ్రామసభల్లో రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ దత్ ముందే నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయలేక ఎవరి ప్రయోజనాల కొరకు ఈ రేడియల్ రింగురోడ్ వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ప్రయోజనాల కొరకు వాళ్ల నియోజకవర్గం అభివృద్ధి కొరకు మా రైతుల భూములు లాక్కొని రేడియల్ రింగ్ రోడ్ వేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. 2013 చట్టం ప్రకారం భూ సేకరణ చేయాలంటే స్థానిక ప్రజలకు అవసరాలకు అనుగుణంగా చేయలే కానీ, ప్రజలకు అవసరానికి రాని రోడ్డు వేస్తామంటే ఎలా అన్నారు. భూమి కోల్పోయిన రైతులకు భూమికి భూమి ప్లాటుకు ప్లాటు ఇచ్చి నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రేడియల్ రింగ్రోడ్ పనులు అడ్డుకొని తీరుతామన్నారు. రేడియల్ రింగ్ రోడ్డు పనుల భూ సర్వే చేస్తుండగానే కొత్వాల్ గూడ,నర్కుడ, సుల్తాన్ పల్లి, మల్కారం, రామంజాపూర్ గ్రామాల్లో సర్వేను అడ్డుకొని రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు. రైతులు గ్రామస్తులందరూ ఏకతాటి పై ఉండాలన్నారు ఎవరికి నష్టం జరిగిన తమకే నష్టం జరిగిందని భావనతో ముందుకు వెళ్లాలన్నారు. రేడియల్ రింగ్ రోడ్డు తీరును బిఆర్ఎస్ పార్టీ తరఫున అసెంబ్లీలో చర్చించే విధంగా కృషి చేస్తామన్నారు అదేవిధంగా ఈ రోడ్డుపై కోర్టును సైతం ఆశ్రయించి రోడ్డు పనులను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్కుంట సతీష్, మంచర్ల శ్రీనివాస్, మోహన్ రావు,చెక్కల ఎల్లయ్య,కొనమొల శ్రీనివాస్,వీరాచారి,గుంటి చరణ్,లింగం, మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలాన్ని చెందిన చుక్కాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 29మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు. ఫిబ్రవరి 17 నుండి 24 వరకు ప్రీ ఫైనల్స్ ఎగ్జామ్స్ కొనసాగుతున్నాయి. అదేవిధంగా మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు సుమారు నెలరోజుల పాటు జరగనున్న పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ ను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్,ఉపాధ్యాయురాలు సహనాద్ సుల్తానా,పిఈటి శంకర్ లతో బుధవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు గ్రామంలోని పిల్లల తల్లిదండ్రుల వద్దకు నేరుగా ఇంటింటికి తిరుగుతూ పిల్లలకు ఎలాంటి పనులు, టీవీలు, మొబైల్ ఫోన్లు వాడకుండా చూసుకోవాలని, పిల్లల బంగారు భవిష్యత్తుకు 10వ తరగతి తొలి మెట్టు లాంటిదని వివరిస్తూ,విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు తమదైన శైలిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇది చూసిన గ్రామస్తులందరూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కూడా తీసిపోకుండా విధులు నిర్వహించడం చూసి ఆశ్చర్యం చేస్తున్నారు..

# శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారినంటు 75 వేలు దోపిడీ

**- ప్రజలు మోసపూరిత ఆఫర్లకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలి**
**-శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ సిఐ కనకయ్య**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** కస్టమ్స్ అధికారినంటూ ఓ వ్యాపారవేత్తను మోసం చేసి 75 వేలి దోచుకున్న ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది.శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ సిఐ కనకయ్య వివరాల ప్రకారం హైదరాబాద్ మెట్టు గూడకు చెందిన వ్యాపారవేత్త గ్యామ్ ఆల్ఫ్రెడ్ ఎయిర్పోర్టులో కూల్డ్రింక్ షాప్ నడుపుతు న్నాడు. మంగళవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి అతని దగ్గరకు వచ్చి తాను కస్టమ్స్ అధికారినని, తన వద్ద రెండు ఐఫోన్లు, బంగారు వస్తువులు ఉన్నాయని, తక్కువ ధరకే విక్రయిస్తానని నమ్మిచ్చాడు.అతని మాటలు నమ్మిన బాధితుడు రెండు ఐఫోన్లను 1 లక్షల రూపాయలకు కొనుగోలు చేసేందుకు ఒప్పుకున్నాడు. నిందితుడి సూచన మేరకు మధ్యాహ్నం 12 గంటలకు ఎయిర్పోర్ట్ డిపార్చర్ ప్రాంతంలో కలుసుకుని 75 వేల రూపాయలు అందజేశాడు. కొద్ది సేపట్లో ఫోన్లు తీసుకొస్తానని చెప్పిన వ్యక్తి తిరిగి రాలేదు. మోసపోయాయని భావించిన ఆల్ఫ్రెడ్ శంషాబాద్ విమానాశ్రయంలోని అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఇలాంటి మోసపూరితపాలకు లోన్ కాకుండా జాగ్రత్తగా ఉండ లన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే అనుమానం వస్తే వారిపై వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సీఐ కనకయ్య సూచించారు.

# జర్నలిస్టులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి శ్రీనివాస్ రెడ్డి

**- టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ ఆవిష్కరణ సభ**



**మొయినాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** ---జర్నలిస్టులు సమాజంలో ఉన్న గౌరవాన్ని కాపాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేయాలని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నాంపల్లి లోని మీడియా అకాడమీ కార్యాలయంలో (టీయూడబ్ల్యూజే) రూపొందించిన రంగారెడ్డి జిల్లా మీడియా డైరీ--2026ను రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలతో కలిసి ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీమ్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రంగారెడ్డి యూనిట్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. జర్నలిస్టులకు రూ.5 లక్షల ప్రమాద భీమా, నియోజకవర్గాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహణ అభినందనీయమన్నారు. షాబాద్లో మృతి చెందిన జర్నలిస్టు రాములు కుటుంబానికి యూనియన్ అండగా నిలవడం మంచి పరిణామమన్నారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు అకాడమీ ద్వారా సహాయం అందిస్తామని, భార్యలకు ఐదేళ్ల పాటు నెలకు రూ.3,000 పెన్షన్, పదో తరగతి లోపు చదివే పిల్లలకు నెలకు రూ.1,000 అందజేస్తామని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే-ఐజేయూ అని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి షాబాద్ జర్నలిస్టు రాములు కుటుంబానికి రూ.8 లక్షల సహాయం అందించామని వెల్లడించారు.డైరీని సమగ్ర సమాచారంతో రూపొందించిన జిల్లా శాఖను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు,



# ఓల్డ్ బోయిన్ పల్లి లో ఎం ఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్ ఘన ప్రారంభం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 18. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నం.1లో నూతనంగా ప్రారంభించిన ఎం ఎం పటేల్ పౌల్ట్రీ ట్రేడర్ (చికెన్, మటన్ హోల్సేల్ షాప్) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ హాజరై షాపును ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వ్యాపార రంగ అభివృద్ధికి ఇటువ ంటి నూతన వ్యాపార సంస్థలు దోప దపడతాయని, యువ పారిశ్రామికవేత్తలకు ఇది మంచి ప్రోత్సాహమని తెలిపారు. షాపు యజమానులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, షాపు యజమాని మహమ్మద్ వహీద్ అలీ, కాజా మొయినుద్దీన్, ముజాయిద్ అలీ, సాజిద్, మజీద్ అలీ, ఎస్కే వాజిద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల బాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**షాబాద్ ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని రుద్రారం గ్రామంలో సీనియర్ నాయకులు కోట్ల బాల్ రెడ్డి మృతి చెందిన నేపథ్యంలో హైదరాబాద్ దోమలగూడ లోని వారి కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి గారు. బాల్రెడ్డి సతీమణి మాజీ సర్పంచ్ కోట్ల జయమ్మ, సోదరుడు మాజీ జడ్పిటిసి కోట్ల మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహేందర్ రెడ్డి. బాల్రెడ్డి తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించిన మహేందర్ రెడ్డి.షాబాద్ మాజీ ఎంపీపీ ప్రశాంతి,చందనవెల్లి మాజీ సర్పంచ్ కొలను ప్రభాకర్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సతీష్ తదితరులు ఆయనతో ఉన్నారు.



## జులపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్




**తలకొండపల్లి ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అధ్యక్షతన గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. లఈ సందర్భంగా గ్రామాభివృ ద్ధి,మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునా న్రు.సభలోని ముఖ్యాంశాలు:మౌలిక వసతులపై దృష్టి: పారిశుధ్యం, స్వచ్ఛమైన తాగునీరు, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా, జులపల్లిని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు.సమన్వయంతో ప్రగతి: వార్డు సభ్యులు, యువత సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మరియు ఉప సర్పంచ్ ఈ. శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.పథకాలపై అవగాహన: ప్రభుత్వ పథకాలు మరియు పంచాయతీ నిధుల వినియోగంపై జిపిఓ నర్సింహ, పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు సమగ్రంగా వివరించారు.కార్మికులకు ప్రశంసలు: నిరంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారిని ఈ సభలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ గ్రామ సభలో అధికారులు: అనిత (ఎఈఓ), నర్సింహ (జిపిఓ), మహేష్ (కార్యదర్శి)వార్డు సభ్యులు: వి. సుమిత్ర రాఘవేందర్ ముదిరాజ్ , బి. శోభ అశోక్ ముదిరాజ్ , జి. అల్లాజీ గౌడ్, ఎ. సాయి కుమార్, , జి. జగదీశ్ గౌడ్, పి. ఉనెమ్మ లాస్కర్ గ్రామ యువకులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

## పూజ సామాన్లు తీసుకొస్తూ అనంత లోకాలకు

**శంషాబాద్ లో స్కూటీని ఢీకొన్న లారీ యువతి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** గృహప్రవేశానికి పూజా సామాన్లు తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తుండగా స్కూటీని లారీ ఢీకొని యువతి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్జు గడ్డ తండా చౌరస్తా వద్ద చోటుచేసుకుంది .శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామానికి చెందిన కంరెడ్డి హేమలత నూతన ఇంటి గృహప్రవేశం ఉన్నందున దేవుని ఫోటోలతో పాటు పూజ సామాన్లు తీసుకురావడానికి తన కూతురు భవాని సాయి దీక్షిత (21) తన (టీఎ 07 ఎఎ 0263) స్కూటీ తీసుకుని వారి ఇంటి పక్కనే ఉండే సంతోష్ కుమా ర్ తో స్కూటీపై హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు హైదరాబాద్ నుండి దేవుని ఫోటోలు తో పాటు నూతన గృహప్రవేశానికి సంబంధించిన పూజా సామాగ్రి తీసుకొని సంతోష్ కుమార్ స్కూటీ నడపగా వెనకాల భవాని సాయి దీక్షిత కూర్చుంది, ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్జు గడ్డ తండా యూటర్న్ వద్ద స్కూటీని లారీ (ఖూా 01 ాూా 7606) లారీ డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ స్కూటీని వెనకాల నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటీ వెనక సీట్లో కూర్చున్న భవాని సాయి దీక్షిత కింద పడడంతో ఆమె పై నుండి లారీ ముందు చక్రాలు వెళ్లాయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే యువతి భవాని సాయి దీక్షిత (21) మృతి చెందింది, స్కూటీ నడుపుతున్న సంతోష్ కుమార్ తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు ఘటన స్థలా నికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లారీ డ్రైవర్ రామ్ నివాస్ ను అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 కర్టెన్ రైజర్‌కు తెలంగాణ

**- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ముఖ్య అతిథి**

**- 64 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్‌లో ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 సంజయ్ కుమార్**



**శేరీలింగంపల్లి,ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ గారు బుధవారం సాయంత్రం హైటెక్స్‌లో నిర్వహించిన ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027 కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 64 ఏళ్ల చరిత్ర కలిగిన అంతర్జాతీయ కొరగేటెడ్ ప్యాకేజింగ్ సంస్థ ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్ 2027ను తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించడం తెలంగాణకు గొప్ప గౌరవమని తెలిపారు.ఈ ఘట్టం తెలంగాణను గ్లోబల్ ఇండస్ట్రియల్ మ్యాప్‌పై స్థిరంగా నిలబెడుతుందని, హైదరాబాద్ అంతర్జాతీయ పరిశ్రమ కేంద్రంగా ఎదుగుతున్నదానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కొరగేటెడ్ ప్యాకేజింగ్ మెటీరియల్ విభిన్న వినియోగాలను తెలుసుకుని తాను ఆశ్చర్య పోయానన్నారు. ముఖ్యంగా తాత్కాలిక ఆసుపత్రుల కోసం ఒకేసారి పలువురు పెద్దలను మోయ గలిగే పడకలను కూడా ఈ పదార్థంతో తయారు చేయగలమని తెలుసుకోవడం విశేషమని తెలిపారు. 2020 సమ్మర్ ఒలింపిక్స్ సందర్భంగా టోక్యో ఒలింపిక్ విలేజ్‌లో అథ్లెట్ల కోసం బలమైన కొరగేటెడ్ కార్డ్‌బోర్డ్ ఫ్రేమ్‌లతో తయారు చేసిన పడకలను ఉపయోగించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాకుండా మహాత్మా గాంధీజీ విగ్రహం, చార్మినార్ వంటి కళాఖండాలు కూడా కొరగేటెడ్ ప్యాకేజింగ్ పదార్థంతో రూపొందించబడటం చూసి ఆశ్చర్యపోయానని చెప్పారు.ప్రపంచం సస్టైనబిలిటీకి ప్రాధాన్యత ఇస్తున్న ఈ సమయంలో కొరగేటెడ్ ప్యాకేజింగ్ నిజమైన సర్క్యులర్ సొల్యూషన్‌గా నిలుస్తుందని, ఇది బయోడిగ్రేడబుల్, పునర్వినియోగ వనరులపై ఆధారపడినదిగా ఉండి అధిక శాతం రీసైకిల్ చేయబడుతుందని తెలిపారు.వినియోగించిన ప్రతి కార్టన్‌ను మళ్లీ కాగితంగా మార్చి విలువ గొలుసులోకి తీసుకురావచ్చు. ఇదే నిజమైన పర్యావరణ బాధ్యత, అని ఆయన వ్యాఖ్యానించారు.కొరగేటెడ్ ప్యాకేజింగ్ రంగం వేలాది ఎంఎస్‌ఎంఈలకు ఉపాధి కల్పిస్తూ, ఆటోమేషన్, డిజైన్ రంగాల్లో ఆవిష్కరణలకు దారితీస్తోందని ఆయన చెప్పారు. గ్లోబల్ వాణిజ్యం విస్తరిస్తూ,ఈ–కామర్స్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగం ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇది కేవలం ప్యాకేజింగ్ మెటీరియల్ మాత్రమే కాదు ఇది ఆర్థిక వృద్ధిని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడే వ్యూహాత్మక పరిశ్రమ,అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని,ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు పెట్టుబడులు రావాలని ఆశిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు.సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ చైర్మన్, ఐసీసీఏ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్‌గా ఎన్నికైన తొలి భారతీయుడు ఎం.ఎల్. అగర్వాల్ మాట్లాడుతూ...కొరగేటెడ్ ప్యాకేజింగ్‌లో ఆవిష్కరణ, సస్టైనబిలిటీ వృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు.పరిశ్రమ నాయకత్వం సమిష్టి కృషి ఫలితంగానే హైదరాబాద్ ఈ గ్లోబల్ సమ్మిట్‌కు ఆతిథ్యం దక్కిందని ఆయన చెప్పారు.సెంట్రల్ ఇండియా ప్యాకేజింగ్ మేనేజింగ్ డైరెక్టర్, ఐసీసీఏ ఇండియా డైరెక్టర్,ఎఫ్‌సీబీఎం అధ్యక్ష–ఎలెక్ట్ అంకిత్ అగర్వాల్ మాట్లాడుతూ..తమ సమన్వయ కృషి ఫలితంగానే 2027 జనవరి 11, 12, 13 తేదీల్లో జరగనున్న ఐసీసీఏ గ్లోబల్ సమ్మిట్‌కు హైదరాబాద్ ఆతిథ్య నగరంగా ఎంపికైనట్లు తెలిపారు.

## జైత్వరం గవర్నమెంట్ స్కూల్ ఆవరణంలో చెట్లు నరికివేత

**- చెట్లను నరికిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి**



**మహేశ్వరం, ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి)** జైత్వరం గవర్నమెంట్ స్కూల్ ఆవరణంలో చెట్లను నరికి వేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను కోరారు.మహేశ్వరం కందుకూరు మండలం జైత్వరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న చెట్లను నరికి ట్రాక్టర్లు తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని, స్కూల్లో చెట్లను నరకమని ఎవరు చెప్పారు అని ప్రశ్నించగా, గ్రామ సర్పంచ్ చెట్లను నరకమన్నాడని, పొంతన లేని సమాధానం చెప్పారు, గ్రామ సర్పంచ్ ప్రైవేట్ వ్యక్తులతో ఎలాంటి పర్మిషన్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా కనీసం స్కూల్ హెడ్ మాస్టర్ కూడా తెలియకుండా, చెట్లను నరికించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు, చెట్లను నాటాలే పరిరక్షణ కాపాడాలి అని ఒక వైపు ప్రభుత్వం చెపుతుంటే, దానికి విరుద్ధంగా పిల్లలకు నీడ లేకుండా స్కూలులో చెట్లు నరకడం వల్ల స్కూల్ పిల్లలకు నీడ లేకుండా చేశారు అని సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి ని గ్రామస్తులు అడగగా స్కూల్లో పిల్లలకు నీడ లేకుండా చెట్లను నరికారు ఎందుకు అని ప్రశ్నించగా, సర్పంచ్ మాట్లాడుతూ, ఒకసారి స్కూల్ హెడ్మాస్టర్ చెప్పిన విషయం ఏమిటి అంటే పిల్లలకు చెట్లనుండి బొంత పురుగులు వస్తున్నాయని, స్కూల్ పక్కన ఉన్నా ఇంటి యజమాని ఈ చెట్ల వల్ల మాకు ఇబ్బందిగా ఉంది, చెట్టు వేరు మా ఇంటి కిందికి వస్తుంన్నాయి, ఈ చెట్ల నరికిపించండి అని చెప్పాడు, అని తెలియజేశారు, ఈ విషయంపై గ్రామస్థులు ఖండిస్తూ, నువ్వు చెట్లు నరకాలంటే మీ గ్రామపంచాయతీ పాలకమండలతో తీర్మానం చేసి, స్కూల్ హెడ్ మాస్టర్ చెప్పి చెట్లు నరకాలి కానీ ఎవరికి తెలియకుండా చెట్లనుఎందుకు నరికి వేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరికిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, వెంకటేష్, బక్క రాజు, ఓర్సు శంకర్, సిద్దు, పాండు, మహేష్, పోషగారి నవీన్, రేవంత్, మధు, అంజి, బోజి రెడ్డి, ఆంజనేయులు, కార్తీక్, జైపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ దర్శన్ సోనియాను కలిసి శుభాకాంక్షలు

**- ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు బత్తుల రజినీకాంత్ గౌడ్**

**మొయినాబాద్ : ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ చైరమ్న్ షాబాద్ దర్శన్ సోనియాను మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు బత్తుల రజినీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా బత్తుల రజినీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, మొయినాబాద్ అభివృద్ధికి చైర్మన్ నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. పట్టణంలో మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.చైర్మన్ షాబాద్ దర్శన్ సోనియా మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం యువత సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తే మొయినాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,



# రసవత్తరంగా ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**క్రీడాకారుల కోలాహలం, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు**

**జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న 48 జట్లు**

**విజేతలుగా పెద్దూరు, యాచారం, పడకల్ జట్లు**

**నందివనపర్తిలో జ్యోతి యూత్ ఆధ్వర్యంలో పోటీలు**



**యాచారం, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** వందల మంది క్రీడాకారుల క్రీడా కోలాహలం నడుమ క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తికి వేలమంది ప్రేక్షకుల కరతాళాల ధ్వనుల నడుమ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. నందివనపర్తిలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. రసవత్తరంగా కొనసాగి ముగిసిన టోర్నమెంట్ లో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో 48 జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన టోర్నమెంటులో పెద్దూరు జట్టు మొదటి బహుమతి సాధించగా, యాచారం ద్వితీయ, తృతీయ బహుమతి పడకల్ జట్లు సాధించాయి. విజేతలైన జట్లకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడారు. ఇంత పెద్ద స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం గ్రామానికి గర్వకారణంగా ఉందని చెప్పారు. క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకే క్రీడలు నిర్వహించామన్నారు. క్రీడల్లో ప్రధానంగా నిరంతర సాధన పట్టుదలయే విజయతీరాలకు చేరుస్తాయని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. జిల్లా స్థాయి టోర్నమెంటు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా పోటీల్లో గ్రామ పెద్దలతో పాటు క్రీడాకారులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన్మరి గ్రామా ప్రజలకు తీరిన బస్సు తిప్పలు

**నూతన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన సర్పంచ్**

**లాలాపేట బందయ్యా, డిప్యూటీ సర్పంచ్ శంకరయ్య**

**నూతన పాలకవర్గం వివిధపార్టీ నాయకులు**

**మన్మరి పాలకవర్గశీ చొరవతో**

**మళ్లీ మొదలైన బస్సు సౌకర్యం**

**నూతన పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**

**గ్రామ ప్రజల శ్రేయసే ముఖ్యదేయంగా ముందుకెళ్తాం : నూతన పాలకవర్గం పార్టీ నాయకులు**

**షాబాద్ ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి )** ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత మన్మరి గ్రామా ప్రజలకు తప్పిన బస్సు తిప్పలు గతంలో గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర కష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. బస్సు సౌకర్యం లేక వర్షాకాలంలో బురదలో సైతం నడుచుకుంటూ వెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. లిఫ్టులకు వెళ్లి ప్రమాదాల బారిన పడిన సన్నివేశాలు ఉన్నాయి. ముసలి వాళ్లు మహిళలు అనారోగ్య బారిన పడి హాస్పిటల్కు వెళ్లలేని దుర్భరమైన స్థితులు ఎన్నో ఉన్నాయి. ఇక వాటన్నిటికీ చెక్ పెట్టి సర్పంచ్ లాలాపేట బందయ్యా, నూతన పాలకవర్గం వివిధ పార్టీ నాయకుల చొరవతో డిపో మేనేజర్ ఉషా మేడంతో మాట్లాడి ఈరోజు నుండి బస్ సౌకర్యము కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. ఇకనైనా గ్రామ



ప్రజలు గ్రహించి ఈ బస్సు సౌకర్యాన్ని తాత్కాలికంగా కాకుండా పర్మినెంట్ గా ఈ సౌకర్యం ఇలాగే కొనసాగేలా ప్రతి ఒక్కరు గ్రహించి లిఫ్టులకు వెళ్లకుండా బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాలపేట బందయ్యా డిప్యూటీ సర్పంచ్ శంకరయ్య, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల శ్రేయస్సే ముఖ్యదేయంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని అన్నారు. గ్రామంలో ఉన్న ముఖ్యమైన సమస్యలు మంచినీటి సమస్య అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు విద్యుత్ తదితరుల సమస్యలను విడతలవారీగా తీర్చుకుంటూ వెళ్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించాలని కోరారు . అదేవిధంగా ప్రతి నెల నిర్వహించే గ్రామసభల్లో సమస్యలపై చర్చించుకుని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం, వివిధపార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్(ఙఎవీజ) సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** ఈరోజు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ మాను చౌదరి గారి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఙఎవీజ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, పోలీసు ఉన్నతాధికారులు, డీవీఎంసీ సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎస్సీ/ఎస్టీ కేసులకు సంబంధించిన బాధితులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను కఠినంగా అరికట్టాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ/ఎస్టీ బాధితులు ఇచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే కేసులు నమోదు చేసి, సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. అలాగే, ఒకే వ్యక్తి పలుమార్లు తప్పుడు ఫిర్యాదులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అంశాన్ని కూడా సీరియస్‌గా పరిగణించి సమగ్రంగా పరిశీలించాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రతిష్ఠాపన చేసినందుకు కూడా కేసులు నమోదు చేసి భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటీవల లాల్‌గడి మలక్‌పేట్‌లో దళిత నాయకుడు ఢిల్లీ పరమేష్ పెట్టిన ఎస్సీ/ఎస్టీ కేసును వెంటనే నమోదు చేసి సమగ్రంగా విచారణ చేయాలని అధికారులను కోరారు. ఇదివరకు జరిగిన డీవీఎంసీ సమావేశంలో నమోదు చేసిన మినిట్స్‌ను పరిగణనలోకి తీసుకుని, పెండింగ్‌లో ఉన్న అంశాలపై పురోగతి సాధించాలని, కేసులపై నిరంతర సమీక్ష జరపాలని సూచించారు.

సమావేశంలో అధికారులు వివిధ కేసుల పురోగతిపై వివర?



# మోత్కుపల్లి గ్రామంలో కరెంటు సమస్య పరిష్కారం

**సర్పంచ్ సంపూర్ణ రాములు చొరవతో అధికారుల చర్యలు**



**మొయినాబాద్ : ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** మోత్కుపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి సర్పంచ్ సంపూర్ణ రాములు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామంలో తరచూ కరెంటు అంతరాయాలు ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి వెంటనే చర్యలు చేపట్టించారు. ఈ సందర్భంగా ఏఈ శివరామకృష్ణ, లైన్మెన్ చంద్రారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ శివరామరాజు గ్రామాన్ని సందర్శించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం, లైన్ల స్థితిగతులు పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామంలో ఎక్కడా కరెంటు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గుడి సమీపంలో ఉన్న 11కేవీ లైన్‌ను సరిచేసి భద్రతా ప్రమాణాలతో మార్పులు చేయాలని అధికారులు సానుకూలంగా స్పందించారు. రేపటి నుంచి పను లు ప్రారంభించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సర్పంచ్ సంపూర్ణ రాములు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందిం చేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవడం సంతోషకరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు,

# కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** అగ్నిసాక్షిగా తాళి కట్టి తన జీవిత భాగస్వామిగా చేసుకున్న మహిళను కడతేర్చిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ మహేష్ (30) కు బుద్ధార్తి సునీత అనే మహిళతో 2022 సంవత్సరంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం భార్య భర్తల మధ్య గొడవలు తలెత్తడంతో వారు 2024 సంవత్సరంలో విడాకులు తీసుకున్నారు. ఆ తరువాత 2025 ఏప్రిల్ నెలలో బుద్ధార్తి సునీత శ్రీనాథ్ అనే మరో వ్యక్తిని రెండవ వివాహం చేసుకుంది. వివాహం తర్వాత వారిరువురూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్ సిటీ కాలనీ కప్పల చెరువు సమీపంలో ఒక అపార్ట్మెంట్లో నివసిస్తున్నారు. తనకు విడాకులు ఇచ్చి మళ్లీ రెండో పెళ్లి చేసుకుందని ఆమెపై కక్ష పెంచుకున్న మహేష్ ఆమె ఇంటి వద్ద రెక్క నిర్వహించి అదను చూసి పక్క పథకం ప్రకారం బుధవారం ఉదయం 11:30 గంటల సమయంలో బుద్ధార్థి సునీత ఇంటికి వెళ్లి కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి చేయడంతో ఆమె ప్రాణాలు విడిచింది. మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ టి. మహేష్ తెలిపారు.

## రావులపల్లిలో రేడియల్ రోడ్ భూసేకరణకు సర్వే నిర్వహణ

**- 81 కి.మీ. ప్రాజెక్ట్‌కు 26.579 ఎకరాల భూమి సేకరణ ప్రతిపాదన**



**పరిగి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** పరిగి మండలం రావులపల్లి గ్రామంలో రేడియల్ రోడ్ నం. 2 భూసేకరణకు సంబంధించి మంగళవారం గ్రామసభ నిర్వహించగా, బుధవారం ప్రభావిత భూముల సర్వే చేపట్టారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సమీపంలోని బుద్వేల్ నుంచి నాచారం (ఎన్ హెచ్–167ఎన్) వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ (ఫేజ్– ?) కోసం అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. మొత్తం 81 కిలోమీటర్ల పొడవునా రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల గుండా ఈ రహదారి నిర్మాణం చేపడతారు. రావులపల్లి గ్రామ పరిధిలో సుమారు 26.579 ఎకరాల పొడి (మెట్ట) భూమిని సేకరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ప్రభావిత భూములపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సర్వేయర్ కిరణ్, గిర్దావర్ దివ్య, జీపీఓ రవీందర్ పాల్గొన్నారు. రైతులు కూడా హాజరై తమ భూముల వివరాలు అధికారులకు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యప్రచారాలు మానుకోవాలి

### రెడ్డి శ్రీనివాస్ మరియు గూళ్ళ నర్సింహులు ముదిరాజ్



**కొడంగల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం లో యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, మద్దూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూళ్ళ నర్సింహులు మాట్లాడుతూ, మొన్న మద్దూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ముదిరాజులకు మాట ఇచ్చి చైర్మన్ పదవి ఇవ్వలేదు, అని కొందరు అసత్య ప్రచారాలు చేయడం చాలా దారుణం అని అసలు మద్దూరు మున్సిపాలిటీలో ఎవరిని చైర్మన్ అభ్యర్థిని తిరుపతన్న గాని రేవంత్ అన్న గాని మండల పార్టీ అధ్యక్షులు గాని ఎవరు ముందుగా ప్రకటించలేదని , గడ్డమీద గోవింద్ అనే వ్యక్తి అధిష్టానం నాకు మాట ఇచ్చింది ఇచ్చి నిలబెట్టుకోలేదని అసత్య ప్రచారాలు చేయడం కరెక్టు కాదని దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు బిఆర్ఎస్ సన్నాసులు కాంగ్రెస్ పార్టీ ముదిరాజులను అణచివేస్తుంది అని చెప్పడం విడ్డూరంగా ఉందని బ్రష్ ప్రభుత్వ హయాంలో అత్యంత ఎక్కువగా నష్టపోయింది ముదిరాజులని తెలిపారు , ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజులకు సముచిత స్థానం ఇస్తూ గౌరవించిన వ్యక్తులు గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి లని దీ=ూ మాజీ ఎమ్మెల్యే ఈరోజు వచ్చి మద్దూర్లో చిలక పలుకులు పలికితే సమాజం నమ్మడానికి సిద్ధంగాలేరని దీ=ూ

## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి డీఈఓ రేణుక



**బషీరాబాద్ ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్ హై స్కూల్, కస్తూర్బా స్కూల్ ను బుధవారం వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) రేణుక అకస్మాత్తుగా తనికి చేసి పలు రికార్డ్స్ పరిశీలించి, విద్యార్థులతో సబ్జెక్టు సంబంధించిన ప్రశ్నలు ప్రాజెక్ట్ కాపీలు గ్రాండ్ టెస్ట్ జవాబు పత్రాలను పరిశీలించి ఇంకా మరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ప్రధానో ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పాఠ్యాంశాలను పునర్విమర్శ చేయాలని ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధతో మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని మోడల్ పేపర్లను సాధన చేయాలని సూచించారు. ఈ సంవత్సరంలో బషీరాబాద్ మండలంలో పదవ తరగతి 100% ఫలితాల్లో సాధించాలని అన్నారు. విద్యార్థులకు అల్పాహారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి రాములు, బాయ్స్ హైస్కూల్ జిహెచ్ఎం షరీఫ్ కేజీవీబీ ప్రత్యేక అధికారి సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వడ్డే మల్లేష్

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మండలం పరిధిలోని పిరంపల్లి గ్రామం 6వ వార్డు సభ్యుడిగా ఎన్నికైన వడ్డే మల్లేష్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల అనంతరం గ్రామాల్లో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. అయితే పిరంపల్లి గ్రామానికి చెందిన 6వ వార్డు మెంబర్ వడ్డే మల్లేష్ అనివార్య కారణాల వల్ల ఆ రోజు ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. దీంతో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ శాంత, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వడ్డే మల్లేష్ మాట్లాడుతూ, తన వార్డులోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, గ్రామ సర్పంచ్‌కు వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులుసుమామిడి పంచాయతీ కార్యదర్శి రాములు, పిరంపల్లి గ్రామస్తులు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి యాదవ్, పిడిఎస్‌యు జిల్లా మాజీ అధ్యక్షులు నర్సింహులు, భిక్షపతి, అడ్వకేట్ జనార్దన్, మాజీ వార్డు మెంబర్ సుభాన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### - ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్




**మహేశ్వరం, ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి)** కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. పాపారావు గార్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు అమలు, అలాగే వ్యాధి బారిన పడిన వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణ అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ లెప్రసి మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్‌ఆర్‌సి యొక్క ముఖ్య బాధ్యతని అన్నారు. కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుండి వస్తున్న వ్యాధి అని ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అని, సమయానికి మెరుగైన ఔషధ చికిత్స అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చని అన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి జిల్లాలో కుష్ఠ నియంత్రణ కార్యక్రమంకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత జిల్లా కుష్ఠ వ్యాధి గ్రస్తుల వివరాలు వారికి అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, మానవ హక్కుల ప్రతినిధి, డా. నాయక్, శాఖల వారీగా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే, కుష్ఠ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని, కుష్ఠ వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా, అందరు అధికారులు మానవత్వంతో పని చేయాలని సూచించారు. కుష్ఠ వ్యాధి కార్యక్రమం జాయింట్ డైరెక్టర్, డా. జాన్ బాబు కుష్ఠ వ్యాధి వ్యాప్తి జరిగే విధానం, లక్షణాలు, చికిత్స, కుష్ఠ వ్యాధి నియంత్రణ లో అందరి పాత్రను పూర్తిగా విశదీకరించారు. చివరగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డా. అంబికా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లక్ష్మి ప్రసన్న, జిల్లా పారా మెడికల్ అధికారి, శ్రీమతి సులోచన, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# పలువురు కౌన్సిలర్లకు ఘన సన్మానం

### -శ్రీ అయ్యప్పస్వామిని దర్శించుకున్న కౌన్సిలర్లు నాయకులు



**తాండూరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** -తాండూరు మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయం వద్ద నూతనంగా బాధ్యతలు చేపట్టిన కౌన్సిలర్ లకు ఘన సన్మానం లభించింది. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ సంఘం అధ్యక్షుడు మనోజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాకారం జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి దంపతులు, అలాగే కౌన్సిలర్లు సురేష్ నాయక్, యోగానంద్, అంతారం కిరణ్, నవీన సంతోష్ గౌడ్, నాయకులు రుద్రూ పాటిల్, నవీన్ గౌడ్ ల ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెన్నూరు బాల్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సన్మానం కార్యక్రమంలో ఆలయ సంఘం ప్రతినిధులు గాజుల బస్వరాజు, నవీన్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, కొంపల్లి రమేష్, భీంచారి, గోపాల్, వరాల శ్రీనివాస్ రెడ్డి, అరుణ్, శ్రీనివాస్, నరేష్, నవీన్ కోశాధికారి, బస్వరాజ్ గురు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ తీర్మానం: బెల్ట్ షాపుల రద్దు

### -గ్రామ పంచాయతీ మొరంగపల్లి

**మోమిన్ పెట్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** మొరంగపల్లి లో సర్పంచ్ సాయమొల్ల అరుణ బిచ్చయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఉపసర్పంచ్ బాల్ రెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులందరి ఏకాభిప్రాయంతో కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రామంలోని యువత, కూలీలు మరియు సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని “బెల్ట్ షాపులను తక్షణమే బంద్ చేయాలి” అని నిర్ణయించారు. సభలోని ముఖ్య అంశాలుమద్యపాన నిషేధం దిశగా అడుగులి: గ్రామంలో అనధికారికంగా నడుస్తున్న అన్ని బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. జరిమానాలు: నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం అమ్మితే వారికి 30,000 రూపాయలు ఊరి దుకాణాల్లో కొనుగోలు చేస్తే 5,000 రూపాయలు వారికి జరిమానా విధించాలని గ్రామ కమిటీ తీర్మానించింది. మహిళల మద్దతుఈనిర్ణయానికి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. మద్యానికి బానిసలై కుటుంబాలు చితికిపోకుండా ఉండాలని వారు కోరారు. పోలీస్ సహకారం చట్టవిరుద్ధంగా మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడమే కాదు, ప్రజల వ్యసనాలను దూరం చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కూడా. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాముమొరంగపల్లి గ్రామ సర్పంచ్సాయమొల్ల అరుణ బిచ్చయ్య



# కొడంగల్ మున్సిపల్ నూతన చైర్మన్గా నందారం ప్రశాంత్ గుప్తా బాధ్యతల స్వీకరణ

**కొడంగల్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ చైర్మన్గా బుధవారం నాడు నందారం ప్రశాంత్ గుప్తా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు వేద పండితులు పూజలో నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వచనాలు అందించారు. స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పాల్గొని చైర్మన్, వైస్ చైర్ పర్సన్, మరియు కౌన్సిలర్లను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి, వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు నందారం కుటుంబ సభ్యుల తో పాటు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలి

### -డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఎలాంటి న్యాయబద్ధమైన ఆధారాలు లేకుండా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన బాల్క సుమన్ ని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులు పారదర్శకంగా, నిష్పాక్షికంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు తగిన విధంగా ప్రతిస్పందిస్తారని డాక్టర్ మెతుకు ఆనంద్ హెచ్చరించారు.



# అధికార పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు.

**-ధారూర్ మండలం రాజకీయాల్లో కీలక పరిణామం.**

**-పాలక పక్షంపై నమ్మకం లేక ప్రతిపక్షంలోకి వలసలు.**

**-బిఆర్ఎస్ సమరం ప్రారంభమైంది.**

**-కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు కష్టాలు.**

**- రెండు సంవత్సరాలు గడుస్తున్న రైతులకు రైతుబంధు డబ్బులు లేవు.**

**-రైతులను మూడుసార్లు ముంచిన కాంగ్రెస్ రాబోయే రోజులలో ప్రజలే ముంచుతారు.**

**-మహిళలకు 2500 రూపాయలు ఎక్కడ.**

**- కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇచ్చేది ఎప్పుడు.**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**



**ధారూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి)**రాష్ట్రంలో పాలక పక్షంపై ప్రజలకు నమ్మకం లేక ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభమయ్యాయని మండలంలో చింతకుంట గ్రామంలో నుంచి సమరం ప్రారంభమయిందని కాంగ్రెస్ అంటేనే అన్ని వర్గాలను మోసం చేసిందని రైతులకు మూడుసార్లు రైతుబంధు డబ్బులు ముంచిన ఘనత ఉందని రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ముంచడానికి సిద్ధంగా ఉన్నారని మహిళలకు 2500 రూపాయలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ఎక్కడ అని ఆరు గ్యారెంటీ లేదు 13 అంశాలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామాభివృద్ధి. ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని కెసిఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉందని అనేక మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం ఆనందదాయకమని ఆయన అన్నారు. చింతకుంట గ్రామ సర్పంచ్ చంద్రయ్య పార్టీలో చేరడం వల్ల మండలంలో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. పార్టీలో చేరిన అనంతరం గ్రామ సర్పంచ్ చంద్రయ్య మాట్లాడుతూ....గ్రామ అభివృద్ధి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నాయకత్వంలో పనిచేసి చింతకుంట గ్రామాన్నికి అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం అధికార పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీలోకి వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో చింతకుంట గ్రామ సర్పంచ్ గంగారాం చంద్రయ్య. వార్డు మెంబర్ లు పోలీస్ శ్రీలత రెడ్డి. వడ్డే. అరుణ. మాజీ ఎంపీటీసీ రాములు. మాజీ ఉప సర్పంచ్ సురేష్ గౌడ్. మాజీ వార్డు మెంబర్ లు మంగలి నర్సింలు. నింగం రవీందర్ రెడ్డి. పిఎసిఎస్ డైరెక్టర్లు కొత్తగాడి నర్సింహా రెడ్డి. వడ్డె శంకరయ్య. నాయకులు కే. వేమారెడ్డి. కే. నరసింహారెడ్డి. టి. కిష్టయ్య. పి. రామ్ రెడ్డి. పి . శ్రీని వాస్ రెడ్డి. బి. రామచంద్రయ్య. బి. బాలరాజు. టి. శ్రీనివాస్. కే. శ్రీనివాస్. అర్. ప్రసాద్ గౌడ్. జి. సాయి ప్రసాద్ రెడ్డి. ఎన్. సాయి కృష్ణారెడ్డి. ఈ. మల్లయ్య గౌడ్. ఈ సత్తయ్య గౌడ్. ఈ సూరయ్య గౌడ్. జె. రాజు. టి. నరసింహారెడ్డి. అనంత ˇయ్య. రా జుగౌడ్. బి. కిష్టమ్మ. ఎస్. కిష్టమ్మ. ే ౩. యాదమ్మ. జె. బాలమ్మ. టి. బాల రాజు. పి. రామ్ రెడ్డి. పి. మోహన్ రెడ్డి. బి. రాములు. కే. అంతయ్య. టి. శ్రీనివాస్. బి. పాండురంగా రెడ్డి. పి. మహేశ్వర్ రెడ్డి. పి. సాయి రెడ్డి. బి. నందు. ఎం. చిన్న మల్లయ్య. టి. తిరుమలయ్య. టి. సాయిలు లతో పాటు మరో వంద మంది కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ మెతుకు ఆనంద్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి. మండల మాజీ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి. మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాములు. హరిదాసు పల్లి పిఏసిఎస్ చైర్మన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి. మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్. సీనియర్ నాయకులు రహమతుల్లా ఖాన్. లక్ష్మయ్య. భీమ్సేన్. హాఫీజ్. మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు. ధారూర్ గ్రామ అధ్యక్షులు మహేష్. వివిధ గ్రామాల అధ్యక్షులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద కుటుంబాల వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 18:** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన కుండలి చంద్రయ్య మేనకోడలి వివాహానికి బోరబండ యువ మిత్రులు పుస్తె మెట్టెలు,ఒక చీర కానుకగా అందజేయడం జరిగింది. బోరబండ యువకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన యువతుల వివాహానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరబండ యువ మిత్రులు సచిన్, నాగేందర్,సాయి కృష్ణ,రాహుల్,రవి,మహేష్ నర్సింలు,యువతి కుటుంబ,సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు శుభాకాంక్షల వెల్లువ

### -పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**తాండూరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :-** తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ను కలిసిన తాండూరు పిఆర్టియు సంఘం ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, జొన్నలవినోద్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు నాగప్ప, జైపాల్ రెడ్డి, అలాగే మహిళ ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత పెద్దదైన తాండూరు పురపాలక సంఘానికి మహిళా చైర్ పర్సన్ గా ఎంపిక కావడం బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషకరమని చెప్పారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవడంలో మహిళలు ముందంజలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ ప్రధానోపాధ్యాయురాలు అంబమ్మ, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శ్రీనివాస్, రవీందర్, అలాగే పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# తాండూరు ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు



**తాండూరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:–** తాండూరు పురపాలక సంఘం చైర్ పర్సన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దంపతులకు ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు శాసనసభ్యులుగా ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. మనసున్న మహారాజు లాగా తాండూరు ప్రజల మనసును గెలుచుకున్నారని చెప్పారు. తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ గా కావాలన్న నా కళను సహ కారం చేసిన ఎమ్మెల్యేను ఎన్నటికీ మరిచిపోలేమని చెప్పారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్న నాయకుడు అని గుర్తు చేశారు.